# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 05 ఫిబ్రవరి 2024


## పేదల సంక్షేమ సారధి సీఎం జగన్

**వేంపల్లె, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



పేదల సంక్షేమ సారధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని ఎస్సీకాలనీ, రాజీవ్ నగర్ కాలనీకి చెందిన వందలాది కుటుంబాలు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మి గాయత్రి సమక్షంలో ఎస్సీ మండల కన్వీనరు జయరాములు, వార్డు సభ్యుడు షామీర్ ఆధ్వర్యంలో టీడీపీ నుండి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. వీరికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

**బద్వేలు ,ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):**



పట్టణంలోని 35వ వార్డు కోటవీధిలో ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో బాబు షూరిటి- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్‌రెడ్డి ఆదేశాల మేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ వార్డు టీడీపీ ఇన్‌చార్జి తుడిమెళ్ల వెంకట సుబ్బయ్య, వెంకట సురేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని, కేవలం బటన్ నొక్కే కార్యక్రమం తప్ప అభివృద్ధి ఎక్కడేగాని చేయలేదని, బద్వేలు పట్టణంలో ఒక పార్కు కూడా లేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఇచ్చినహామీలు నెరవేర్చడంలో వైసీపీ నాయకులు విఫలమయా ్యరన్నారు. ఉప ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు. ఆ తర్వాత ఆహామీలు పూర్తిగా విస్మరించారని వెంకటసుబ్బయ్య అన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తుడిమెళ్ల చిన్న సుబ్బరాయుడు, బ్రహ్మం, సుదర్శన్, పి. సురేష్ బాబు, రామ్మూర్తి, తుడిమెళ్ల సుమన్, పగడాల రాజ, ఆవుల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

### వచ్చే ఉమ్మడి ప్రభుత్వంలో

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం

### జనంలోకి జనసేన కార్యక్రమంలో ఎల్లటూరి శ్రీనివాసరాజు





**రాజంపేట,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన పార్టీలు ఉమ్మడిగా ఏర్పడిన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,ఉమ్మడి పార్టీల ప్రభుత్వం రాగానే ప్రజలకు ఉన్న అన్ని సమస్మలను ఇంటింటా తిరిగి పరిష్కరిస్తామని,రాజంపేట నియోజక వర్గం, జనసేన నాయకుడు ఎల్లటూరి శ్రీనివాసరాజు అన్నారు. ఆదివారం జనంలోకి జనసేన అనే కార్యక్రమంలో భాగంగా ఆయన రాజంపేట మండలంలోని పోలీ,మంగళమిట్ల,గ్రామాల్లో సుడిగాలి పర్యటన ప్రచారాలు నిర్వహించారు.ప్రజా సమస్యలను ఇంటింటా అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా ఆయన ఈ రెండు గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడి ప్రజా సమస్యలను క్షుణ్ణంగా విన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నా రన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు వై.సి.పి పార్టీకి తగిన బుద్ధి చెప్పి ఇంటింకి సాగనంపడం ఖాయమన్నారు.జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజలకు బాగా నచ్చాయన్నారు.ప్రతి గ్రామంలోనూ పవన్ కళ్యాణ్ ఆశాయలకు అందరూ ఆసక్తులై పార్టీలో చేరుతున్నారు.గ్రామాల్లో జనసేన పార్టీ పట్ల ప్రజల చూపుతున్న ఆదరణ చూస్తుంటే వారికి ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ఆయన ఆశయాల పట్ల అంకితభావంతో అడుగులు వేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జనసేన జనదండుతో ఎల్లటూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచారాలు నిర్వహిస్తూ జనసేన గ్లాస్ గుర్తును ప్రజలందరికీ తెలియజేస్తున్నామని అదే విధంగా ప్రజల సమస్యలు వింటుంటే,కళ్ళారా చూస్తుంటే ఎంతో బాధ కలిగిస్తుందని,ఆయన ఆవేదన చెందారు. ప్రజలందరూ కలిసికట్టుగా తెలుగుదేశం,జనసేన పార్టీలు ఉమ్మడిగా రంగంలోకి దిగి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అభ్యర్థులు గెలిపించుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. నియోజక వర్గంలో ఇప్పటికే అన్ని మండలాలు, పంచాయతీలు,గ్రామాలను రెండు మూడు దఫాలుగా తిరగిడం జరిగిందన్నారు.వేలాదిమంది ఇతర పార్టీలకు చెందిన ఓటర్లను కూడా జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయాలు పట్ల ఎంతో కాలం నుంచి రాజకీయ అనుభవం ఉన్న ఇతర పార్టీలోని కార్యకర్తలే కాదు,నాయకులు కూడా జనసేన పార్టీలోకి వలసలు వచ్చారన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే నియో జకవర్గంలోని ప్రస్తుతం జరుగుతున్నట్లే తర్వాత కూడా తిరిగి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నందలూరు మాజీ జడ్పిటిసి శివరాజు జనసేన నాయకులు సర్పంచులు,ఎంపీటిసీలు మాజీలు పాల్గొన్నారు.

# మితిమీరుతున్న ఆక్రమణలు

### కనుమరుగవుతున్న కాలువలు, తూములు
### అండగా నిలుస్తున్న అధికారులు





**రాజంపేట,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**

కబ్జాదారుల కంటికి కనబడితేచాలు, ఎలాంటి భూములైన స్వాధీనం చేసుకోవాల్సిందే. రాజంపేట నియోజకవర్గంలో రోజు,రోజుకు ఆక్రమణదారుల అక్రమాలు మితిమీరిపోతున్నట్లు తెలుస్తోంది. దీంతో చెరువులకు, పంట పొలాలకు సాగునీరు అందించే పంట కాలవలు, చెరువు కాలువలు కూడా ఆక్రమణ గుర్తై రాత్రికి రాత్రే వాటి రూపురేఖలు మారిపోయి అదృశ్యమైపోతున్నాయి.మండలంలోని ఊటుకూరు పంచాయతీలో శతాబ్ద కాలంగా ఉన్న పంట కాలువలు,నీటిని అందించే చెరువుకాలువల సైతం పూడిపోతున్నాయి.దీంతో పక్కనే ఉన్న రైతుల భూములను కూడా ఆక్రమించేస్తున్నారు. ప్లాట్లు వేసి విక్రయించుకొని కోట్లు దండు కున్నందుకు అక్రమార్కులు చేస్తున్న ఆక్రమణ,అక్రమాలకు సంబంధిత శాఖల ప్రభుత్వాధికారులే అండగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది.ఊటుకూరు రెవెన్యూలోని సర్వే నెంబర్లు 550-1497/1లో ఉన్న పంట కాలువలను,చెరువు కాలువలను, తూములను, పూడ్చేసి పక్కనున్న భూములతో సహా ఆక్రమించి ఓ ఆక్రమణ దారుడు తన పొలంలో వేసే ప్లాట్లు కోసం రాత్రికి రాత్రి రోడ్డు వేయించేశారు. దీన్ని బట్టి చూస్తే పగటిపూట సంబంధిత అధికారులకు చేతులు తడిపి రాత్రి సమ యాలలో ఇలాంటి వాటిని కబ్జా చేసి తెల్లవారే సరికి వాటి రూపురేఖలే మార్చి ఆక్ర మించి కబ్జా చేస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులు ఆదాయాలని పణంగా పెట్టుకుని ఇలాంటి భూ అక్రమ ఆక్రమణదారులకు అండగా నిలుస్తున్నట్లు తెలుస్తుంది. ఈ భూములపై కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ అధికారుల సహకారంతో కోర్టు ఆర్డర్ల ను కూడా తుంగలో తొక్కి ఆక్రమించేస్తున్నారు.అక్రమ దారులకు ముందే అధికారం అండ ఉంటే,దీనికి తోడు అధికారులు కూడా అండగా నిలవడంతో అక్రమణ దారులు ఆగడాలకు అడ్డూ,అదుపు లేకుండా పోయింది.దీంతో గతంలో ఉన్న ఆర్ అండ్ బి. పాత రోడ్డు,ఇరిగేషన్ చెందిన పంట కాలువలు, తూములు, రైతులకు చెందిన భూములను కూడా నిలువునా కాజేసి కావలసిన విధంగా రోడ్లు ప్లాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. వీటిని అదుపు చేయాల్సిన సంబం ధిత శాఖల అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు నిర్లక్ష్యపు నీడలో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. వాటి కబ్జాలు అక్రమనితెలిసి సంబంధిత అధికారులు వాటిపైన తప్పు డు ప్రోసిడింగులు ఇచ్చి ఆక్రమణదారులకు అండగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారు లు నిలుపుతున్నారంటే ఇంతకంటే దారుణం దయనీయమైన పరిస్థితి ఇంకొకటి ఉందదనే చెప్పవచ్చు. వీరు ఆక్రమణ అడ్డుకునే సత్తా లేక రైతు చేజర్ల వాసుదేవ్ రాజు అధికారుల చుట్టూ నెలల తరబడి తిరిగిన ప్రయోజనం కనబడ లేదని తెలిపారు. దీంతో వంద సంవత్సరాలు హక్కు కలిగిన భూమిని ఆక్రమణ దారుల చెతుల్లో వదిలేసి వెనుతిరిగే పరిస్థితులు వస్తున్నాయని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి కలెక్టర్లు,హైకోర్టు ఆర్డర్లుకూడా కిందిస్థాయి రెవెన్యూ తహశీల్దార్లను, ఇరిగేషన్,ఆర్ అండ్ బి,పోలీసులను ఆపలేకున్నాయని నిజమైన రైతులకు అమాయకులకు అధికారుల నుంచి ఆదరణ లేకుండా పోయిందని,వారిని కాపాడి వారి ఆస్తులను రక్షించే పరిస్థితిలో సంబంధిత అధికారులు లేరని ప్రభుత్వాసులనే ఆక్రమణదారులకు అప్పగించి కాసులు దండుకుంటున్న ప్రస్తుత అధికారుల తీరుకు అమాయక రైతులు భూములను ఆక్రమణదారులకు అప్పగించి భయపడి పోయే పరిస్థితికి వచ్చిందన్నారు. కావలసినంత దోచుకుంటున్న అధికా రుల వైనం రాజంపేట మండలంలోని జరుగుతుందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఇరిగేషన్ అధికారులు వివరాలు అడిగి వారిపై ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కలెక్టర్ ఇప్పుడైనా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

# కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం

### స్పందన కార్యక్రమం : అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**రాయచోటి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 5న సోమవారం ఉదయం 10 గంటల నుండి జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ మండల డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికిత ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జగన్‌మెహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

### ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

**కడప ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్ళి జగన్‌మెహన్‌రెడ్డిని చేసుకుందామని రాజంపేట వైకాపా ఆభ్యర్ధి ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్దానికహరితా హోటల్‌లో రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డితో కలిసి మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మెహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమ ంత్రిని చేసుకుంటే పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల వారికి మేలు జరుగుతుందని తెలిపారు. రాజంపేట ఎమ్మెల్యే ఆభ్యర్ధి ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డిని,రాజంపేట పార్లమెంట్‌ఆభ్యర్ధి మిధున్‌రెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఆనంతరం సిద్ధం బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మేడా రఘునాద్‌రెడ్డి, ఆనిల్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర డైరక్టర్‌లు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరంగంరెడ్డి సుబ్బారెడ్డి,మండల వైకాపా కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసిపిలో ఐకమత్యం...!

### అమర్‌కు మద్ద తుగా సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా కుటుంబం..
### తెదేపాలో కొనసాగుతోన్న టికెట్ గోల



**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**

వర్గ రాజకీయాలకు నిలయమైన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలకు అధికార వైసిపి సిద్ధమైంది. ఇప్పటికే జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డికి రాజంపేట వైసిపి టికెట్ ఖరారైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి తన సోదరులు మేడా రఘునాధరెడ్డి, మేడా మధుసూదన్‌రెడ్డిలతో కలిసి అమర్‌నాధరెడ్డికి బేషరత్తుగా మద ్దతు ఇవ్వడమే కాకుండా మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నేతలు, కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. ఇకపోతే తెదేపాలో టికెట్ గోల ఇంకా కొనసాగుతూనే ఉంది. అరడజను మంది టికెట్ కోసం ఎవ్వరికి వారు యమునా తీరన్నట్టు తమ పరపతిని ఉపయోగించుకొని ప్రయత్నిస్తున్నారు. వీరంతా పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి కలిసి సమైఖ్యంగా పాల్గొనడం లేదు. ఎవ్వరికి వారు టికెట్ తమదే అన్నట్టుగా ప్రజలకు దగ్గరయ్యేందుకు వివిధ సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. రాజంపేట తెలుగుదేశం పార్టీ టికెట్ ఇప్పట్లో కేటాయించే పరిస్థితులు మృగ్యంగా కనిపిస్తున్నాయి. రాజంపేటను జనసేన ఆశిస్తుండడం వల్ల ఆ పార్టీతో పొత్తుకు సంబంధించి సీట్ల సర్దుబాటు కొలిక్కి వస్తే కాని తెదేపా రాజంపేట అభ్యర్థిత్వం విషయాన్ని తేల్చే పరిస్థితి కానరావడం లేదు. అంతకు మించి ఆ పార్టీ అధిష్ఠానం కూడా నియోజకవర్గంలో ఎవ్వరికి వారు యమునా తీరన్న చందంగా అభ్యర్థిత్వాలు ఆశిస్తున్న వారు ముందుకెళుతున్నా కట్టడి చేయకపోవడం ఆశ్చర్యం అనిపిస్తుంది. ఇకపోతే వైసిపి లోని ముఖ్యనేతలంగా పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాలను శిరసావహిస్తూ పార్టీని ఎన్నికల్లో విజయపథాన నిలిపేందుకు మండలాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ ప్రచారాన్ని కూడా మొదలెత్తేశారు. పేదవారికి మేలు జర గాలి.. పేదలంతా సంతోషంగా ఉండాలన్నా,, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమ లు జరగాలన్నా మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావాలని అధికారపార్టీ నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తు ప్రచారాన్ని మొదలెట్టేశారు. మొత్తానికి ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో అధికార వైసిపి రాజంపేట నియోజకవర్గంలో విపక్ష తెలుగుదేశం పార్టీ కంటే అభ్యర్థిత్వం, ప్రచారం, పార్టీ నేతల మధ్య సమైఖ్యత తదితర అన్ని అంశాలలో ముందుందని చెప్పవచ్చు.

# రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, కడప తెదేపా ఇన్‌ఛార్జి మాధవి

**కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, కడప తెదేపా ఇన్‌ఛార్జి మాధవి అన్నారు. ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి టీడీపీలో చేరుతున్న సందర్భంగా కడప నగరంలోని వై.జం క్షన్ నుంచి ర్యాలీగా బయలుదేరి అష్టలక్ష్మి కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 2, 3, 5, 6, 13, 40, 42, 44 డివిజన్లకు చెందిన 250 మంది తెదేపాలో చేరారు. ఈ సంద ర్భంగా వారికి శ్రీనివాసరెడ్డి, మాధవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను యువతను చైతన్య కల్పించి రవిశంకర్‌రెడ్డి లాంటి వ్యవస్థ పట్ల అవగాహన, చైతన్యం కలిగిన నాయకులు తెదేపాలోకి రావడం మంచి శుభ పరిణామమన్నారు. రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, బీసీ నాయకులు రాంప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, దామోధర్‌రెడ్డి పాల్గొన్నారు



# అన్నమయ్య జిల్లాకు అరుదైన అవార్డు

### అవార్డు గ్రహీత రూపున సుధాకర్

**రాయచోటి టౌన్ ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని మాధురి పాఠశాల కరస్పాండెంట్ రేపన సుధాకర్ కు అరుదైన డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అవార్డు దక్కినది. శనివారం పాండిచ్చేరిలో హెూటల్ సెన్బాగ్ నందు జరిగిన దక్షిణ భారత దేశంలో క్రిస్టియన్ యూనివర్సిటీ ఫర్ ఫారెన్ స్టడీస్ ద్వారా ఈ అవార్డు అందించబడినది పాఠశాల కరస్పాండెంట్ సామాజిక రంగ అభివృద్ధికి గొప్ప సామాజిక సహకారం మరియు నాయకత్వ లక్షణాలు ఆధారంగా విద్యారంగంలో అద్భుతమైన సేవలు చేయడం వల్ల ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు దక్కినందుకు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు ఇటువంటి అరుదైన అవార్డులు మాధురి విద్యాసంస్థ పొందాలని ఆశిస్తున్నారు.





## సీఎం సొంత జిల్లాలో ఆడుదాం ఆంధ్రాలో అన్యాయం

– కమలాపురం, వల్లూరు సచివాలయ క్రీడాకారుల ఆరోపణ



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

క్రీడల్లో రాజకీయ జోక్యం తగదంటూ క్రీడాకారులు శ్రీని వాసుల రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రామ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ సీఎం సొంత జిల్లాలో ఆడుదాం ఆంధ్రాలో అన్యాయం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే, కమిషనర్ మరికొంత మంది జోక్యంతో ఏకపక్షంగా ప్రొద్దుటూరు లైట్‌పాలెం సచివాలయం జట్టును విజేతగా అధికారులు ప్రకటించారన్నారు. కడప కలెక్టర్ విజయరామరాజు, శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్‌రెడ్డి స్పందించి తమకు న్యాయం చేయాలని కమలాపురం, వల్లూరు మండలాల క్రీడాకారులు తెలిపారు. జేసీని కలిసి సమస్యను పరిష్కారం చేయాలని కోరినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు లైటుపాలెం జట్టులో బయటి వ్యక్తులను ఆడించారని అలాంటి జట్టును విజేతగా ప్రకటించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## కమ్మ సోదరుల ఆత్మీయ సమావేశం



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కడప నగరంలోని చిన్నచౌకు వద్ద ఉన్న వీడీఆర్ ఫంక్షన్ హాలులో కమ్మ సంఘం నాయకులు చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కమ్మ సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మ సోదరులందరిని అన్ని విధాలా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన కడప ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, కమ్మ సంఘం నాయకులు వెంకట కృష్ణయ్య నాయుడు, దామచర్ల శ్రీనివాస్ నాయుడు, పవన్ నాయుడు, హరినాయుడు, నాగేంద్ర నాయుడు, ఎం.వెంకట సుబ్బయ్య, మధునాయుడు, భాస్కర్‌నాయుడు, ప్రసాద్ నాయుడు, కత్తి రవి, శివ, చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

## కడప పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి బీసీ రమణ




కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రజా సోషలిస్టు కూటమి కడప పార్లమెంటరీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రజా సోషలిస్టు కూటమి రాష్ట్ర కన్వీనర్ బీసీ రమణ తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ప్రజా సోషలిస్టు కూటమి రాష్ట్ర సదస్సును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి అజెండాగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సోషలిస్టు కూటమి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల బరిలో దిగుతుందన్నారు. అందులో భాగంగా కడప పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా ప్రజా సోషలిస్టు కూటమి రాష్ట్ర కన్వీనర్ బీసీ రమణగా నేను పోటీ చేస్తున్నానన్నారు. చైతన్యం తీసుకురావిడానికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజా సోషలిస్టు కూటమి ద్వారా ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పోటీ చేస్తున్నామని తెలిపారు. కడప జిల్లా ప్రజల చిరకాల కాంక్ష అయిన కడప రైల్వే నిర్మాణం, కడప నుంచి బెంగళూరు కడప నుంచి వయా బద్వేలు రైల్వే నిర్మాణం మరియు కడప నుంచి బద్వేలు మీదుగా రైల్వే నిర్మానం లేకపోవడం వలన అభివీద్ధికి నోచుకోలేదని తెలిపారు. తమ పార్టీ ప్రత్యేక హోదా లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. కడప ఉక్కు గురించి 15 సంవత్సరాల నుంచి ఒట్టి మాటలే చెప్పడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ముఖ్యంగా తెలిపేదేంటంటే ఉచిత పతకాలు కాదు ఉపాధి కల్పించే భద్రత కావాలి అన్నారు. రాష్ట్రానికి, ఇటు ప్రజలకు మేలు జరుగుతుందని తమ పార్టీ అందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సోషలిస్టు కూటమి సమన్వయకర్త జైభీమ్ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పలరాజు, కడప జిల్లా నాయకులు సుమంత్ ఆచారి, బీసీ రాష్ట్ర నాయకులు అవ్వారు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సమావేశంలో తీర్మాణాలు



బద్వేల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

బ్రాహ్మణ సేవా సంఘం ఆద్వర్యంలో మారుతి భజన మండలి నందు సర్వసభ సమావేశం ఆధివారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేసి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధ్యక్షులు సూచించారు. ఈ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు ఇంతవరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి ప్రతిష్ట విషయాల గురించి చర్చించారు. స్వామివారి ప్రతిష్ట విగ్రహా లు మరియు ఉత్సవ విగ్రహాలకు ఆర్డర్ ఇచ్చుట గురించి చర్చించారు. అధ్యక్షులవారు సభను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.

## పర్యాటకుల భద్రత కోసమే పోలీసు ఔట్ పోస్టు

– ఎస్‌డీపీఓ కేశప్ప



బి.కొత్తకోట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందిన బి.కొత్త కోట మండల పరిధిలోని హార్సిలీ హిల్స్‌లో పర్యాటకుల భద్రత కోసం నూతనంగా పోలీసు ఔట్‌పోస్ట్ ప్రారంభించినట్లు ఎస్‌డీపీఓ కేశప్ప తెలిపారు. ఆదివారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హార్సిలీహిల్స్ పరిధిలోని గాలి బండల వద్ద పోలీసు ఔట్ పోస్టును మదనపల్లి ఎస్‌డీపీవో కేశప్ప లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందు తున్న హార్సిలీహిల్స్‌లో నిత్యం వేలాదిగా పర్యాటకులు వస్తుంటారని ముఖ్యంగా గాలిబండల ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి పర్యాటకుల భద్రత కోసం ఈ పోలీసు ఔట్‌పోస్టు పని చేస్తుందన్నారు. ఈ ఔట్‌పోస్ట్ పరిధిలో పర్యాటకులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాపాడడానికి నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. పర్యాటకులు సైతం ఈ పోలీసు ఔట్‌పోస్టును సద్వినియోగం చేసుకొని ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో బి.కొత్తకోట పోలీసుస్టేషన్ హౌస్ ఆఫీసర్, ట్రైనింగ్, డీఎస్పీ ప్రశాంత్, పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఎండీ మస్తాన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ



బి.కొత్తకోట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

బి.కొత్తకోట నగర పంచా యతీకి చెందిన మాజీ ఎంపీటీసీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్య దర్శి తెదేపా సీనియర్ నాయకులు ఎండీ మస్తాన్ కొన్ని రోజుల క్రితం అంగళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో గాయపడి ఇప్పుడిప్పుడే కోలు కుంటున్నాడు. ఆదివారం తంబళ్లపపల్లె మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ, టీడీపీ నాయకుడు ఎండీ మస్తాన్‌ను ఆయన స్వగృహంలో పరామర్శించి త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట మహబూబ్ బాషా, ఖాజా, ఇర్షాద్, గబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్‌రెడ్డిని కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కడప నగరం పాత రిమ్స్‌లో నిర్మిస్తున్న బీసీ భవన్‌భవన్ నిర్మానం పురోగతిపై ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు ప్రధాన కార్య దర్శి త్రివిక్రం యాదవ్, ముఖ్య సలహాదారు సుంకేసుల ఖాదర్ బాషా, మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేంపల్లెలో ఎంపీ అవినాష్‌రెడ్డిని కలిసి బీసీ భవన నిర్మాణం గురించి వివరించారు. బీసీ భవన నిర్మాణంలో పాలు పంచుకుంటూ ఇక్కడికి వచ్చినందుకు ఎంపీ అవినాష్‌రెడ్డి వారిని అభినం దించారు. భవన నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రారంభానికి వస్తానని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు తొర్రివేముల జయశ్రీ, జింకా జయలక్ష్మి, ఉపా ధ్యక్షులు పస్తం అంజి, మునిరత్నం గౌడ్, ఆర్లగంగయ్య పాల్గొన్నారు.

## రాజోలు రిజర్వాయర్ నిర్మించకపోవడంలో అన్ని రాజకీయ పార్టీలది అశ్రద్ధ

రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

కడప జిల్లా కేసీ కెనాల్ రైతాంగానికి, జిల్లా త్రాగునీటి అవసరాలకు ఉద్దేశించబడిన ప్రాజెక్ట్ అని, ఇప్పటికి పూర్తి కాకపోవడానికి అన్ని పార్టీల పాపం,నమ్మకద్రోహం ఉందని, కానీ రైతులకు మేము న్యాయం చేశాం కాదు మేమే అంటూ సభలు సమావేశాలు పెట్టి మళ్లీ మళ్లీ రైతులను మోసపుచ్చుతున్నారని, ఈ మోసాలను రైతులు గుర్తించలేని స్థితిలో లేరని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమకు రాజధాని ఏర్పాటు అయి ఉంటే మహానగరంగా అభివృద్ధి చెంది ఉంటే, రైతులు తమ ఉత్పత్తులను దళారులతో సంబంధం లేకుండా, అధిక ధరలు దక్కేవని, రాయలసీమ కోల్పోయి తెలంగాణకు దక్కిన హైదరాబాద్ ఇందుకు సాక్షమని, అక్కడ రైతుల ఉత్పత్తులకు అధిక ధరలు లభిస్తున్నాయని, రాయలసీమలో రాజధాని అవసరం ఉందని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో రాయలసీమకు మోసం జరుగుతున్న కూడా, రాయలసీమకు అధిక నీళ్లు దోచుకుపోతున్నారని తెలంగాణలోని అన్ని పార్టీల వాల్లు విమర్శిస్తూ ఉన్నారని, నాయకులు ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు.

## వైసిపి మోసపూరిత మాటలు నమ్మొద్దు



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర ఏళ్ల పాటు ప్రజలను మోసం చేస్తూనే పాలన సాగించిందని, ఎవరు వైసిపి నాయకులు చెబుతున్న మాటలు నమ్మొద్దని టిడిపి ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమని మోనికా రెడ్డి అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణం విజయనగరం వీధి మోటు నుంచి 35వ వార్డులో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. మరో రెండు నెలల్లో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తన భర్త టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క ఇళ్లు కూడ నిర్మించి పేదలకు ఇవ్వలేకపోయిందని, అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం ఓట్ల కోసమే లక్షల కోట్లు అప్పులు తెచ్చి ప్రజలపైన పథకాల పేరుతో భారం మోపు తున్నారని, ఈ విశయాన్ని ప్రజలకు తెలియక ముఖ్యమంత్రి సొంత డబ్బు ఇస్తున్నారేమోనని అనుకుంటున్నారని ఇదంతా అవాస్తవమని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ రెడ్డి అక్క హరితారెడ్డి, 35వ వార్డు సుబ్బు, పొట్టిపాటి గంగాధర్, శూలం శివప్రసాద్, శూలం లక్ష్మిదేవి, మధు బాబు, ఉమ్మడి నాగవేణి, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ద్వారకానగర్ కిట్టు, గంగా సుధాకర్‌యాదవ్, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాప్‌రెడ్డి, హోటల్ మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖనిజాభివృద్ధి సంస్థకు ముగ్గురాల క్రిష్ణప్ప పేరు పెట్టాలి

మూర్తి వెంకటేశ్వర్లు,ప్రముఖ ఫార్మాసిస్ట్,సామాజిక కార్యకర్త

మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు మండలం లోని విశ్వనాధపురం గ్రామానికి చెందిన మూర్తి వెంకటేశ్వర్లు, ప్రముఖ పార్మాసిస్ట్, సామాజిక కార్యకర్త మంగంపేట మైరెడ్డిస్ చెందిన ఖనిజాభివృద్ధి సంస్థకు ముగ్గు రాల కృష్ణప్ప పేరు పెట్టాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ పత్రిక ముఖంగా మాట్లాడూ చాలమంది కారుణ జన్మ ఫలితంగా జన్మించి వారి కార్యమును సఫలంగా పూర్తి చేసి సమాజాభి వృద్ధికి, దేశాభివృద్ధికి పాటు పడిన వారు చాలా మంది మహానీయులు ఉన్నారు వాంరికి మనము ఎల్లప్పుడు రుణపడి ఉంటాము.అటువంటి కారుణ జన్మల వారి కొవుకు చెందిన అన్నయ్య గారి క్రిష్ణప్ప,ఆయనను అందరూ ముగ్గురాల్ల కృష్ణప్ప అని పిలుచుకుంటారు. ముగ్గురాళ్ల(మెరటిస్)గనులు త్రవ్వకాలలో ప్రథముడు అని చెప్పుకోవాలి.బ్రిటిష్ వారి పాలనలో జపాన్ కంపెనీ వారు ముగ్గురాళ్ల అన్వేషించి వారి టెక్నాలజీ ఉపయోగించి ముగ్గురాళ్ల వెలికి తీయడానికి ప్రయత్నించారు. కాని వారితో కార వారు వినితిరిగి వెళ్ళిపోయారు.ముగ్గురాళ్ల విషయం క్రిష్ణప్ప దృష్టికి వచ్చినది అప్పుడు క్రిష్ణప్ప జిల్లా బ్రిటిష్ అధికారిని సంప్రదించి ముగ్గురాళ్ల వెలికి తీయడానికి నేను సిద్ధంగా ఉన్నాను నాకు కావలసినంత భూమిని కేటాయించి వలసిందిగా కోరారు. అ అధికారి జపాన్ వాళ్లతోనే కాలేదు నీకు ఎలా సాధ్యమవు తుంది నీకున్న ఆస్తిలన్నీ సరిపోవు దాని జోలికి పోవద్దు ఇబ్బందులు ఎదురవు తాయి అని చెప్పారు. దైర్యంగా ముందు కెళ్లి తన వెయ్యి ఎకరాల పొలం యావదాస్తిని గనుల త్రవ్వకాలకు ఉపయోగించారు. చివరకు ముగ్గురాళ్ల (బెరిటిస్) వెలికి తీయడం జరిగింది.ఖనిజాభివృద్ధికి విశేష కృషి చేసిన ముగ్గురాళ్ల క్రిష్ణప్ప గారికి మంగంపేట మైరిటీస్ చెందిన ఖనిజాభివృద్ధి సంస్థకు ఆయన పేరును పెట్టవలసిందిగా ప్రభుత్వమునకు అభ్యర్థించడంతో పాటు సహృదయతో ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

### మన ప్రజాసేవా సమితి ఆధ్వర్యంలో
## రక్తనాళాల ఉచిత వైద్య శిబిరం




ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం సైదాగారి వీధిలో మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం రక్త నాళాల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన రక్తనాళాల సమస్య ఉన్న రోగులకు ఏషియన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హరి ప్రకాష్, డాక్టర్ ప్రమోద డాప్లర్ స్కాన్ ద్వారా వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడలోని ఏషియన్ హాస్పిటల్ ద్వారా రక్తనాళాల సమస్య ఉన్నవారికి పది సంవత్సరాల నుండి ఉచిత సేవలు అందిస్తూ రాయలసీమ వాసుల కోసం కర్నూలు నందు ప్రతి మంగళవారం ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ఈ రక్తనాళాల సమస్య ఉన్న రోగులు ఆ నొప్పిని భరిస్తూ జీవనం సాగిస్తుంటారని అలా కాకుండా వారికి మంచి వైద్యం అందించి సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి ఏషియన్ హాస్పిటల్ వైద్యుల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. రక్తనాళా సమస్యలు ఉన్నవారు తమ బ్రాంచ్‌లలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చు అన్నా రు. కార్యక్రమంలో మన ప్రజాసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ ఆయూబ్‌ఖాన్, గౌరవ అధ్యక్షులు మహబూబ్, ఉపాధ్యక్షులు బీటెక్ బాష, సహాయ కార్యదర్శి మహేష్, ట్రేజరర్ మొహమ్మద్, సభ్యులు షఫీ, రమేష్, శ్రీకాంత్, యువత అధ్యక్షులు జహీర్, కార్యదర్శి యూసుఫ్, మధు, పఠాన్, రిహాన్‌లు పాల్గొన్నారు.

## ఆడిడిఓగా పదోన్నతి పొందిన రామ్మోహన్ సన్మానం



రైల్వేకోడూరు అర్బన్,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యలయంలో నందు ఆదివారం ఉదయం ఎమ్మా ర్వో బి.రామ్మోహన్‌ను రైల్వే కోడూరు రెవెన్యూ సిబ్బంది రైల్వే కోడూరు విలేకర్లు సన్మా నించారు. ఎమ్మార్వోగా 1 అక్టోబర్ 2021 నుండి 02 జనవరి 2024 వరకు రైల్వేకోడూరులో పని చేశారు. వీరు తిరుపతికి డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్ రావడంతో రెవెన్యూ సిబ్బంది అంతా ఆయన మీద అభిమానాన్ని చాటుకున్నారు. ఎటువంటి లోపాలు లేకుండా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా, తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, అనేక మంది మన్ననులు పొందారు. రెవెన్యూ సమస్యల పైన, తహశీల్దార్ కార్యా లయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వారి సమస్యలను పరిష్కరిస్తూ, సరైన సలహాలు సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరి మన్నలను పొందారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయిన సమయంలో రాజంపేటలో తన టీంతో వెళ్లి పది రోజులు పాటు అన్నమయ్య వరద బాధితు లకు మూడు పూట్లా భోజన వసతి కార్యక్రమాలను చేపట్టారు. ఆయన రైల్వే కోడూరు రెవెన్యూ సిబ్బందితో చాలా సున్నితంగా ఉండి, ప్రతి ఒక్కరి చేత తన మంచితనంతో పనులు చేయించి,ప్రతి ఒక్క హృదయాలలో నిలిచిపోయారు. అందుకు కారణంగానే రైల్వేకోడూరు రెవెన్యూ సిబ్బంది ఆదివారం సన్మాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా సన్మానించారు అనేక మంది రైల్వే కోడూరు సిబ్బంది రామ్మోహన్ గురించి గొప్పగా ఉపన్యాసం ఇచ్చారు.

# నేరాల గుట్టు విప్పే ఫోరెన్సిక్



రోజూ పత్రికలు, టివిల్లో వార్తలెన్నో మనం చూస్తున్నాం. ఎన్నో ట్విస్టులు.. మరెన్నో సందేహాలు.. వీటన్నింటికి సమాధానమే ఫోరెన్సిక్ సైన్స్. ప్రపంచవ్యాప్తంగా నేరాలు, ఆర్థిక మోసాలు ఎక్కువయ్యాయి. మన దేశంలోను వీటి సంఖ్య తక్కువేమీ కాదు. అయితే చాలా సందర్భాల్లో పోలీసు విచారణలో లైంగిక దాడి, హత్యకు కారకులు దొరకడం లేదు. ఎన్నో కేసులు మిస్టరీగానే మిగిలి పోతున్నాయి. అసలు నేరగాళ్లను గుర్తించడానికి ప్రత్యేక నైపుణ్యాలున్న వ్యక్తులపై ఆధారపడడం తప్పని సరవ్వతోంది. ఆధారాలు అన్వేషించి, అసలు దోషుల గుట్టు విప్పడానికి ఆవిర్భవించిందే ఫోరెన్సిక్ సైన్స్. ఫోరెన్సిక్ సైన్స్ అంటే కేవలం హంతకులను గుర్తించే శాస్త్రమే కాదు. మోసగాళ్లను పట్టించే దివ్యాస్త్రం కూడా. అగ్నిప్రమాదాలు, ఫోర్జరీ సంతకాలు, మార్ఫింగ్, సైబర్ నేరాలు.. ప్రతిదీ ఫోరెన్సిక్‌తో ముడిపడి ఉన్నదే. ఈ రంగంలో కెరియర్ అవకాశాలు విస్తురిస్తున్నాయి. ఇందుకు డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయిలో్ల పలు కోర్సులు ఆవిర్శవించాయి. కేవలం ఈ తహా కోర్సులు అందించడానికి ప్రత్యేకం ఒక విశ్వవిద్యాలయ ఏర్పడింది. ఫోరెన్సిక్ సైన్స్‌పై ఆసక్తి ఉన్నవాళ్లు డిగ్రీ నుంచే ఈ కోర్సును చదువవచ్చు. సైన్స్ గ్రూప్‌తో ఇంటర్ చదివిన విద్యార్థులు బిఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో ప్రవేశం పొందవచ్చు. సైన్స్ సబ్జెక్టులో డిగ్రీ పూర్తి చేసినవారు ఎమ్మెస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో చేరడానికి అర్హులు. పీజీ అనంతరం పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి. అలాగే పలు సంస్థలు సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించడం, లభ్యమైన సమాచారాన్ని విశ్లేషించి అసలు దోషి ఎవరో నిర్ధారించడం ఫోరెన్సిక్ నిపుణుల కర్తవ్యం. కొన్నిసార్లు ఎలాంటి ఆధారాలూ లభించవ్వ. తర్కాన్ని ఉపయోగించి, పలు కోణాల్లో ఆలోచించి దోషిని గుర్తించడం పెద్ద సవాల్‌గా మారుతుంది. ఫోరెన్సిక్ సైన్స్‌లో అంతర్గతంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మెడిసిన్, సైకాలజీ, స్టాటిస్టిక్స్.. ఇలా పలు సబ్జెక్టులు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఫోరెన్సిక్ సైన్స్‌లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందుకు తగినట్లుగానే మనదేశం సన్నద్ధ మవ్వతోంది. కేవలం ఈ రంగంలో అధ్యయనం కోసమే గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటయింది. మనదేశంలో ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులకు ఈ విశ్వ విద్యాలయాన్ని ముఖ్యమైన సంస్థగా చెప్పుకోవచ్చు. ఆడియో టేపుల్లో గొంతును విశ్లేషించడానికి ఫోరెన్సిక్ స్పీచ్ సైన్స్ ఉపయోగపడుతుంది. స్పెక్ట్రోగ్రామ్స్‌పై వాయిస్ శాంపిల్స్ ఉపయోగించి సులువ్వగానే ఆ గొంతు ఎవరిదో నిర్ధారిస్తారు. ఈ విభాగంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ – మైసూర్ సంస్థ ఫోరెన్సిక్ స్పీచ్ సైన్సెస్, ఫోరెన్సిక్ అకౌంటింగ్ కోర్సులు అందిస్తోంది. ఫోరెన్సిక్ అకౌంటింగ్ ద్వారా ఆర్థిక నేరగాళ్లను గుర్తించడం సాధ్యమవ్వతుంది.

పాఠ్యాంశాల ద్వారా ఈ విభాగానికి సంబంధించిన సాంకేతిక నైపుణ్యాలను తెలుసుకోవచ్చు. అయితే వాస్తవ పరిస్థితిని నిశితంగా గమనించినప్పుడే ఏవైనా ఆధారాలు లభిస్తాయి. ఉన్న సమాచారాన్ని భిన్న కోణాల్లో విశ్లేషించడం, తర్కం, ఆప్టిట్యూడ్‌లతో మరింతగా రాణించవచ్చు. అకడమిక్ పరిజా'నంతో పాటు సైన్స్‌కు చెందిన విభాగాల్లో అవగాహన ఉన్నవాళ్లు మరింత సమర్థంగా రాణించడం సులువవ్వతుంది. సునిశిత పరిశీలన, విశ్లేషణ సామర్థ్యం ఈ రెండూ ఎంతో ముఖ్యం. కొన్నిసార్లు ఇతర విభాగాలకు చెందిన నిపుణులతో కలిసి పనిచేయాల్సి వస్తుంది. అప్పుడప్పుడు అవ్వట్‌డోర్ పని కూడా తప్పదు.

సైన్స్ అంటే ఆసక్తి, గణితంలో ప్రావీణ్యం, సమాచారాన్ని విశ్లేషించగలగడం, లోతుగా ఆలోచించడం, వాస్తవానికి దగ్గరగా ఊహించడం, తర్కం, సునిశిత పరిశీలన ఉన్నవాళ్లు ఈ కోర్సులో రాణించడానికి అవకాశాలు ఉన్నాయి.

అభ్యర్థి చదువ్వకున్న కోర్సును బట్టి ఫోరెన్సిక్ పాథాలజిస్ట్, క్రైమ్ ల్యాబొరేటరీ అనలిస్ట్, ఫోరెన్సిక్ ఇంజినీర్, ఫోరెన్సిక్ ఆర్కిటెక్ట్స్, ఫోరెన్సిక్ వెటర్నరీ సర్జన్, వైల్డ్ లైఫ్ ఫోరెన్సిక్ స్పెషలిస్ట్, ఫోరెన్సిక్ సైకియాట్రిస్ట్, ఫోరెన్సిక్ టాక్సికాలజిస్ట్, ఫోరెన్సిక్ అడోంటాలజిస్ట్, ఫోరెన్సిక్ సెరోలజిస్ట్.. తదితర హోదాల్లో ఫోరెన్సిక్ నిపుణులు బాధ్యతలు నిర్వర్తిసారు.

## భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ 7వ వార్షికోత్సవానికి తరలివెళ్లిన రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు



కలికిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కలికిరి భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ స్థాపించి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్లారెడ్డి ఫౌండేషన్ అధినేత్రి సుమతి రెడ్డి పిలుపుమేరకు తిరుపతిలో జరగనున్న 7వ వార్షికోత్సవానికి రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ధరణి హోటల్ వద్ద రెడ్డి సంక్షేమ సంఘం ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తమ వాహనాల్లో తిరుపతికి వెళ్లారు. వారు మాట్లాడుతూ తిరుపతిలో జరగనున్న వార్షికోత్సవంలో పాల్గొని రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధి బలోపేతం చేపట్టే కార్యాచరణ, అనేక కార్యక్రమాలపై సుమతిరెడ్డితో కలిసి చర్చించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంప్రసాద్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, శేషకుమార్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తాతిరెడ్డి, అమరనాథరెడ్డి, ఎన్.సత్యనారాయణరెడ్డి, రామిరెడ్డి, శివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సహదేవరెడ్డి, వెంకట నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## 20 మందికి కంటి పరీక్షలు

కలికిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



మండలంలోని షాదీ హామల్‌లో ఆదివారం ఉదయం డా.వేంపల్లె అబ్దుల్ ఖాదర్ గౌరవాధ్యక్షులు సమావేశానికి అధ్యక్షత వహించారు. సి.సురేంద్ర రెడ్డి, దేవవేంద్రరెడ్డిలు హాజరయ్యారు. డా.బి.హేమంత్‌రెడ్డి, డా.బి.రవీంద్ర నాథ్‌రెడ్డి, ఆనంద్ ఐ క్లినిక్ వారు సమావేశంలో కంటి వైద్యం నిర్వహించారు. ఈ శిబిరానికి 20 మంది కంటి పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో నలుగురికి కంటి వైద్య పరీక్ష చేసి ఆపరేషన్‌కు సిఫార్సు చేశారు. వారిని తిరుపతి సురేంద్ర కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. స్టేట్ సెక్రటరీ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ వయసు మీద పడిన వారికి కంటి చూపు తగ్గుతుందని వారికి పరీక్షలు అవసరమన్నారు. మార్చి 2024న 3వ తేదీ ఉచితంగా కంటి వైద్యం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగప్ప, బసవయ్య, సుబ్బరాజ, శెట్టి, కాంతమ్మ, సరోజమ్మ, నారాయణరెడ్డి, రామమూర్తి, నారాయణమూర్తి, వెంకటరమణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు టిడిపిలోనే అధిక ప్రాధాన్యత

జయహో బిసిలో నాయకులు వెల్లడి



మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీలోనే బిసిలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయహో బిసి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిసిల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. బడుగు, బలహీన, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. బిసిలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్‌బోన్ క్లాసస్ అని కొనియాడారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిసిల జీవనోపాధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బిసిలు అనుకుంటే ఎవరినైనా గద్దె దించి, ఎవరినైనా గద్దె ఎక్కించగలరన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్, మండల కన్వీనర్ భవానిప్రసాద్, శ్రీనివాసులు, రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు సిద్దప్ప, డిఆర్.తులసిప్రసాద్, మేకల రెడ్డిశేఖర్, జనార్ధన్‌గౌడు, దుర్గాప్రసాద్,టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు




మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

పట్టణంలోని భాష్యం పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆదివారం క్రీడాపోటీలు నిర్వహించారు. బాష్యం పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మన్ ఆదేశాల మేరకు ఈ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యశాల ఫిజియోథెరపిస్టు మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు చాలా వరకు మానసిక బాధతో అలసిపోతుంటారన్నారు. వీరిలో మానసిక ఉల్లాసాన్ని నింపడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు.శరీరానికి యోగ, పిట్నెస్ అవసరం అన్నారు. ఇందులో భాగంగానే క్రీడల్లో ప్రతిభ కనబరచిన తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శారీబా, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరం

డాక్టర్ లక్ష్మికళ




మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని జిల్లా ఆస్పత్రి వైద్యురాలు లక్ష్మికళ తెలిపారు. ఆదివారం ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని జిల్లా ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మికళ, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలు మాట్లాడుతూ భారతదేశంలో క్యాన్సర్ బారిన పడుతున్న వారిసంఖ్య ఏటా పెరుగుతోందన్నారు. క్యాన్సర్ బారిన పడి చాలమంది మృతిచెందటం బాధకరమన్నారు. క్యాన్సర్ చికిత్సలో సహాయపడుతున్న న్యూక్లియర్ ఎనర్జీ రేడియోథెరపీ అభివృద్ధికి కారణమైన ప్రయోగం చేసిన నోబెల్ గ్రహీత మేడం క్యూరీ జయంతిని పురస్కరించుకుని క్యాన్సర్ అవగాహన దినోత్సవం జరుపుకోవటం అనవాయితీ అన్నారు. ముఖ్యంగా మనదేశంలో ఊపిరితిత్తులు, బ్రెస్ట్, నోటి, గర్భాశయ, కడుపు, అన్నవాహిక, లివర్ క్యాన్సర్లతో ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో హెడ్‌నర్స్ జయప్రభ, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తా

ఎన్నారై కొండా నరేంద్ర



ములకలచెరువు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

తంబళ్ళపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అభ్యర్థి గెలుపుకు తమవంతు కృషి చేస్తానని ఎన్నారై కొండా నరేంద్ర అన్నారు. ఆదివారం బి.కొత్తకోటలోని కొండా ఏస్టేట్‌లో నియోజకవర్గ స్థాయి జనసేన, టిడిపి సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నారై కొండా నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిన చెందాలంటే చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోనే సాధ్యమని అన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గం ఎంతో వెనుకడి ఉందని, రైతులు ఏ పంటలు, సాగు చేయాలో తెలియ వలసలు వెలుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తంబళ్ళపల్లె నియోజకవర్గానికి ప్రత్యేక పరిశ్రమలు తీసుకువచ్చి నియోజకవర్గంలో వలసలు నివారణకు కృషి చేస్తామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు తమవంతు సాయం చేస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పేరుతో తంబళ్ళపల్లె వెనుకబడి ఉందని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను హైటెక్ సిటిగా తీర్చిదిద్దిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ప్రస్తుతం ప్రజలు తేదేపా జనసేన కూటమి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. టిడిపి జనసేన కూటమి అభ్యర్థులుగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎవరు పోటీ చేసిన వారి గెలుపుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తారన్నారు.సమావేశంలో నియోజకవర్గం నుంచి తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపాది పెత్తందార్ల ప్రభుత్వమే

వీసికే సత్యాగ్రహంలో నాయకులు



మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వం పెత్తందార్ల ప్రభుత్వమేనంటూ వీసికే సత్యాగ్రహంలో టిడిపి, జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నేతలు తెలిపారు. ఆదివారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట వీసికే పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ సామాజిక సత్యాగ్రహం పేరుతో సూర్యోదయం నుంచి సూర్యస్థమయం వరకు సత్యాగ్రహం నిర్వహించారు. టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ కోటూరి మురళి, వాల్మీకిసంఘం అధ్యక్షులు పులిశ్రీనివాసులు పాల్గొని సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పేద మధ్యతరగతి వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. నాలుగన్నరేళ్ళుగా జగన్ ప్రభుత్వం చేస్తున్న దగాపై పేదల ధర్మాగ్రహాన్ని తెలియజేసేందుకే సత్యాగ్రహం చేపట్టడం జరుగుతోందన్నారు. సత్యాగ్రహానికి సంఘీభావం తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పేదల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారానికి నిధులు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గణపతి, నాయకులు ముత్యాల మోహన్, డాక్టర్ ప్రభు, శ్రీనివాసులు, ప్రజాకవి పోతబోలు రెడ్డప్ప, రాయల్‌సూరి, గంగాధర్, క్రిష్ణప్ప, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు స్కూల్ విద్యార్థులకు బియ్యంబస్తాలు వితరణ

కురబలకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



మదనపల్లె సమీపంలో మిట్స్ కళాశాలలో ఎంసిఏ విభాగంకు చెందిన విద్యార్థుల పట్టణంలోని వెలుగుస్కూల్ విద్యార్థులకు బియ్యం బస్తాలు, నోటుపుస్తకాలు ఆదివారం వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని వెలుగు పౌండేషన్ వారికి హెల్పింగ్ హ్యాండ్స్‌లో భాగంగా కళాశాల విద్యార్థులు బియ్యం బస్తాలు, పుస్తకాలు, పెన్నులు, మెటిరియల్స్, ఆట బొమ్మలు విలువైనవి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏంసిఏ విభాగాదిపతి డాక్టర్ నవీన్‌కుమార్, అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ మరథముతు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ నిస్సార్ రాకతో వైసిపిలో పెరిగిన జోష్



రామసముద్రం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ రెండురోజుల క్రితం రామసముద్రం మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ పాల్గొని ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలను పేరు పేరున పలకరించి ఆప్యాయంగా పలకరించారు. రామసముద్రం మండలం అంటే నియోజకవర్గంలోనే నాకు ప్రత్యేక అభిమానం ఉందని, ఇక్కడివారు నాపై, వైసిపి పార్టీపై అభిమానం చూపి అఖండ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిస్సార్‌అహ్మద్ ఇంటింటా తిరిగి వైసిపి అమలు చేస్తున్న పథకాలపై వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపిని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు.సమావేశంలో పాల్గొన్న నిస్సార్‌అహ్మద్‌తో మండల వైసిపిలో జోస్ పెరిగినట్లు పలువురు చెప్పుకోవడం జరిగింది.

## వార్షికోత్సవం తరలిన రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

పీలేరు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:

కలికిరి భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ స్థాపించి 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్లారెడ్డి ఫౌండేషన్ అధినేత్రి సుమతిరెడ్డి పిలుపు మేరకు తిరుపతిలో జరగనున్న 7వ వార్షికోత్సవానికి రాష్ట్ర రెడ్డి సంక్షేమసంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ధరణిహోటల్ దగ్గర రెడ్డి సంక్షేమ సంఘం ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తమ వాహనాల్లో తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

## జగన్ మళ్లీ సీఎం అయితే రైతుల పరిస్థితి అధోగతి

– నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



పులివెందుల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

జగన్ మళ్లీ సీఎం అయితే రైతుల పరిస్థితి అధోగతి అవుతుందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. ఆదివారం పులివెందుల పరిధిలోని సీఎస్ఐ చర్చి, ఎస్సీ కాలనీ, రోటరీపురం, తదితర ప్రాంతాలలో బీటెక్ రవి, ఆయన సతీమని, లతారెడ్డిలు బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంత సమస్యలు పట్టించుకోవడంలో జగన్ విఫలం అయ్యారన్నారు. తాడేపల్లెకు, పులివెందులకు సంబంధాలు కట్ అయ్యాయన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్ర రైతాంగంతో పాటు పులివెందుల రైతుల పరిస్థితి అధోగతి అవుతుందన్నారు. స్మార్ట్ మీటర్లతో రైతులపై మరింత విద్యుత్ భారం మోపేందుకు జగన్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మళ్లీ చంద్రన్న పాలనను తెప్పించుకుందాం అన్నారు. జిల్లా పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి బీటెక్ రవికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు జోగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, లింగాల మండల ఇన్‌ఛార్జి విశ్వనాథరెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డం అమర్‌నాథ్, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టి నాయకులు మహబూబ్‌బాసా, ఖాసింవలి, రహంతుల్లా, దేవి, ఖాసింబి, శాంతికుమారి, శకుంతల పాల్గొన్నారు.

## బెంగుళూరు బస్టాండులో ఫ్లెక్సీల గొడవ

కాంగ్రెస్ వర్సస్ టిడిపి నాయకులు

మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రధాన కూడలిగా ఉంటున్న బెంగుళూరు బస్టాండు ఇందిరాగాంధీ సర్కిల్‌లో ఆదివారం ఫ్లెక్సీల గొడవ నెలకొంది. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య ఫ్లెక్సీల గొడవ తీవ్రం కావడంతో కొద్దిసేపు బస్టాండులో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీకి చెందిన ఫ్లెక్సీలు తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాబ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు టిడిపి వారిని నిలదీశారు. దీంతో ఇరుపార్టీల వారి మధ్య కొద్దిసేపు ఫ్లెక్సీల తొలగింపుపై వాదోపవాదాలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలే ఇక్కడ ఉండాలని ఇతర పార్టీల ఫ్లెక్సీలు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదంటూ ఆపార్టీవారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఫ్లెక్సీల గొడవ సద్దుమణిగింది. సాధారణంగా ఫ్లెక్సీలు కాంగ్రెస్‌పార్టీకి చెందినవే ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఉండేవి. అలాంటిది టిడిపికి చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఇరుపార్టీలు మధ్య వాదోపవాదాలు చోటు చేసుకొన్నాయి.

## కొండా నరేంద్ర సభకు తరలివెళ్లిన నాయకులు



తంబళ్లపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోటలో ఎన్నారై కొండా నరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు తంబళ్లపల్లె మండలం నుంచి భారీగా తెదేపా, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. మండలంలోని ఆర్.ఎన్.తాండా, కోటాల, జుంజర్‌పెంట, తంబళ్లపల్లె, కోటకొండ, గోపిదిన్నె, గుండ్లపల్లి, దిగుపాలెం, కుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వాహనాల్లో తరలి వెళ్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, పవన్ నాయకత్వం వర్ధిల్లాలి, కొండ నరేంద్ర నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు.

## స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైసీపీ ప్రభుత్వానికి గుడ్ బై

పోరుమామిళ్ల,ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):



పోరుమామిళ్ల మండలం కమ్మవారి పల్లెకు చెందిన ఎంపీటీసీ కల్వకురి రమణ వైసీపీ స్టూడెంట్ యూనియన్ సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేశారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటానని విలేకర్ల సమావేశంలో ప్రస్తావించారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

రాయచోటి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :



రాష్ట్రంలో నెలకొన్న రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రాయచోటిలో ఆదివారం ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే జగన్ సర్కార్ మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం చాలా దారుణమని ఆయన మండిపడ్డారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింద, కరువు తుపాను బాధితులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనేకసార్లు పోరాటం చేసినప్పటికీ ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య, ఫింఛా ప్రాజెక్టుల పనులు పూర్తిగా నత్తనడకన నడుస్తున్నాయని, అన్నమయ్య ప్రాజెక్టు పనులు ప్రారంభమే కాలేదని, వెంటనే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణం కరువు, తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వరద బాధితులను ఆదుకోవాలని రైతులకు, కౌలు రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలకు సిద్ధం అన్నారు. రైతులకు, కౌలు రైతులకు రెండు లక్షల రూపాయలు వరకు అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలనని, ప్రతి ఎకరానికి 15వేల రూపాయలు సాగు సాయం అందించాలి, ఇన్‌పుట్ సబ్సిడీ, భీమా పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 8న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్, ఆర్డిఓ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## దళిత ఐక్యవేదికకు భారీగా తరలివెళ్లిన దళిత నాయకులు



ఒబులవారిపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి ఐదు మండలాలలో ఉన్న దళిత నాయకులు ఆదివారం రాజంపేట ఆర్అండ్‌బీ బంగ్లాలో నిర్వహించిన దళిత ఐక్యవేదిక సందర్భంగా పలువురు నాయకులు హాజరై దళిత సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ దాదాపు 27 పైగా పతకాలు ఎత్తివేసి తన సొంత లాభాలకు ఇతరత్రా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తుందని దళిత అభివృద్ధి ఎక్కడ వేసి గొంగళి అక్కడే ఉన్నట్లుందన్నారు. ఏపీ మాల మహానాడు ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్ విమర్శించారు. అదే విధంగా దళితులంతా ఏకమై ఒక తాటిపై నడిపిస్తే తప్ప లేకపోతే రాజ్యాధికారం రాదని ఆయన అన్నారు. ఉద్యోగులు ఆలోచించి ఉపాధి ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పించి ప్రైవేటు కంపెనీల ద్వారా జీవనోపాధి కల్పించాలని దళిత ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలెంరెడ్డి మల్లికార్జున, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీపీఎం నాయకులు మనీ రాజంపేట దళిత నాయకులు పాల్గొన్నారు.

## నా కోసం రెండుసార్లు బటన్ నొక్కండి అనడం హాస్యాస్పదం




పీలేరు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:

జగనన్నకోసం రెండు సార్లు బటన్‌నొక్కండి ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి అంటూ బహిరంగ సభలో జగన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని తెదేపా రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలను చెప్పుచేతల్లో పెట్టుకుని పెట్టుబడులు రాక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక, ఆరోజు చంద్రబాబు కియా కార్ల కంపెనీ రప్పించి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని, నేడు జగన్‌రెడ్డి జాకీ, అమరరాజా కంపెనీలను వెళ్లగొట్టడం కార్మికుల కడుపుకొట్టడం తగదన్నారు. తెదేపా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రద్దుచేసి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచడం తగదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారిక కార్యదర్శి పురం రామమూర్తి, పట్టణ అధ్యక్షులు సురేష్‌కుమార్‌రెడ్డి, అలియాస్ కంచిసూరి, ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, శ్రీనాధరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, హరి, షౌఖత్, మహమ్మద్‌పీర్, జయచంద్రారెడ్డి, సుభాష్, కష్ణయ్య, విజయకుమార్, ముబారక్, షరీఫ్, శ్రీనివాసులు, బాబు, వెంకటరమణనాయక్ పాల్గొన్నారు.

## రైతులకు పంట రుణాల మాఫీ ప్రకటన చేయాలి

– రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫిబ్రవరి 5 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతుల కౌలు రైతుల పంట రుణాలు మాఫీ ప్రకటన చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి కోరారు. రాయచోటి పట్టణం రైతు సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై రెండు లక్షల 45 వేల రూపాయలు అప్పులు ఉంది. ఈ నేపథ్యంలో పంట రుణాలను రైతాంగ అప్పులను మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే కరువు, తుఫానుల వలన నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారంతో పాటు పంట భీమా పథకం సత్వరం వర్తించేలా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.త ప్రతి రాజకీయ పార్టీ రాబోయే ఎన్నికల సందర్భంగా రైతాంగానికి అవసరమైన పంట పెట్టుబడులను అందించేందుకు ఎకరాకు 15వేల రూపాయలు వంతున పెట్టుబడి సాయం కింద ఇవ్వాలని ఆయన తెలిపారు. రైతాంగం ఆత్మహత్యల్లో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉందని, కౌలు, రైతులు అత్యధికంగా ఆత్మహత్యలకు గురవుతున్నారని, అందువల్ల ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 8వ తేదీ కలెక్టర్ కార్యాలయాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక, సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను రైతాంగం కార్మిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వైకాపా ఎంపీటీసీ టీడీపీలో చేరిక



దువ్వూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బుక్కాయపల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ చెన్నప్పగారి సిద్దారెడ్డి ఆదివారం మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఆదివారం బుక్కాయపల్లె గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎంపీటీసీ, వారి అనుచరులు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి పార్టీలో చేరిన వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. తెదేపా మినీ మేనిఫెస్టోను వివరించారు. ఒక్కసారిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దువ్వూరుకు చెందిన కోనేటి హరినాథ్, వారి అనుచర వర్గానికి చెందిన 30 కుటుంబాలు తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమాల్లో మండల తెదేపా అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, సుబ్బారెడ్డి, రాంబాబు, తాహార్ హుసేన్, శ్రీనివాసులు, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**



పుణ్యక్షేత్రమైన అనంతపురం గంగమ్మ ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు, అమ్మవారిని ప్రత్యేక పూలు, బంగారు ఆభరణాలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, జంతు బలులు ఇచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయంలో ఒక్క సారిగా భక్తుల రద్దీ పెరగడంతో క్యూలు నిండి కిటకిటలాడాయి. భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఆలయ అధికారి రవీందర్‌రాజు, ఛైర్మన్ సామను నరసింహారెడ్డి, ప్రత్యేక ఏర్పాటు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు ఆదిమూలం చిన్నప్పరెడ్డి, శేఖర్, రామచంద్ర, ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శనాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**



ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషిచేస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులకు చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్ఠి కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికై ఆదివారం పులివెందులలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో ప్రమాణస్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ పులివెందులలో వైఎస్ఆర్‌సీపీకి ఆర్యవైశ్యుల అండదండలు ఉన్నాయని, అదే విధంగా రానున్న కాలంలో కూడా జగనన్నను సీఎం చేసేందుకు ఆర్యవైశ్యులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్త రవికుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్లకు రిజిస్ట్రేషన్లు మొదలు



**దువ్వూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో గతంలో నవరత్నాలలో భాగంగా ఇళ్ల స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడంతో మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో 40 ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు డిప్యూటీ తహసీల్దారు ఆలీఖాన్ తెలిపారు. నీలాపురంలో 5, చిన్నసింగనపల్లెలో 2, గుడిపాడులో 24, దువ్వూరులో 3, చింతకుంటలో 1, జిల్లెళ్లలో 1 రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు. దువ్వూరులో పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, రెవెన్యూ అధికారి రమణారెడ్డి ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు లబ్ధిదారులతో జరిపించారు. ఈ రిజిస్ట్రేషన్లు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు.

# జూదరులు అరెస్ట్



**ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

ఆర్టీసీ బస్టాండు వద్ద జూదమాడుతున్న 10 మంది జూదరులను అరెస్టు చేసినట్లు ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఆయన వివరాల మేరకు తన ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ, ఎస్సైలు తమ సిబ్బందితో ఆర్టీసీ బస్టాండు వద్ద మంగతాయి అనే జూదం ఆడుతున్న పది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.52,500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఎంఈవో వీరారెడ్డి సేవలు అభినందనీయం



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

పులివెందుల, వేంపల్లె ఎంఈవోగా పనిచేసిన బండి వీరారెడ్డి సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. వీరారెడ్డి పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని ఆదివారం పులివెందులలో నిర్వహించారు. ఈ సందర భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పూలమాల లు, బుకేలతో ఎంఈవో దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్‌టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు వెంకటనాథరెడ్డి, ఆయా మండలాల ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# జంగాల పల్లెలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**జనసేన నాయకులు అతిగారి కృష్ణ**

**సిద్ధవటం,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జంగాలపల్లె గ్రామంలో జనసేన నాయకులు అతిగారి కృష్ణ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ చివరి రోజున విజేలకు మొదటి బహుమతి జంగాల పల్లె జట్టుకు 20116 రూపాయలు రెండొవ బహుమతి సాధించన జట్టుకు 10116 రూపాయలు నగదు జనసేన నాయకులు అతిగారి కృష్ణ చేతులు మీదుగా అందజేశారు ముందుగా జనసేన కార్యకర్తలు సిద్ధవటం హై లెవెల్ వంతెన నుండి జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున అతికారి కృష్ణకు స్వాగతం పలికి జై జనసేన జై జై జనసేన అంటూ కార్యకర్తలను నినాదాలు చేశారు అతిగారి కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు రాష్ట్రంలో జగన్ పాలన ఇసుక మాఫియా మద్యం మాఫియా భూకబ్జాలతో సాగుతుందని రాజు దేని రాష్ట్రంగా మారిందని అభివృద్ధికి అమలు దూరంలో ఉందని యువత ఉపాధి లేక నిరుద్యోగంలో ఉన్నారని వీటి అన్నిటిని దృష్టిలో ఉంచుకొని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జనసేన టిడిపి కూటమి అధికారం చేపట్టే విధంగా ప్రజలు తీర్పులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఎల్కే అద్వానీకి భారతరత్న పురస్కారం అభినందనీయం

**మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**

బిజెపి సీనియర్ నాయకులు, మాజీ హోం మంత్రి లాల్ కృష్ణ ఆద్వానీకి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడం అభినందనీయమని బిజెపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆదివారం గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు స్థానిక శివాలయం కూడలిలో ప్రజలకు మిఠాయిలు పంపిణి చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో రెండు పార్లమెంట్ స్థానాలకే పరిమితమైన భారతీయ జనతా పార్టీని నేడు అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత లాల్ కృష్ణ ఆద్వానికే దక్కుతుందని కొనిఆడారు. భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే ఆద్వానికి భారతరత్న అవార్డు ప్రధానం చేయడం దేశానికి గర్వకారణం అని తెలిపారు. భారతదేశ సౌభాగ్యం కోసం, బీజేపి అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు పనిచేశారని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, శరత్‌బాబు, నరసింహులు, ఆంజనేయులు, పల్లా పురుషోత్తం, చిన్న, బొర్రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 23 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

**రాయచోటి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండలం పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 23 మంది కంటి రోగులకు ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, ఎర్రవాపాలెం, కేవిపల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ, కదిరి, ఎన్‌పి కుంట, వేంపల్లి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యులు అందులో అర్హులైన 23 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకొన 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిచి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఆసుపత్రి చైర్మన్ వైవి స్వరూపగుప్త, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్‌బాషా, కంటి వైద్యులు సురేష్‌బాబు, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**చిన్నమండెం, ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రధానోపాధ్యాయులు రెడ్డినాయక్ అన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో నాల్గో రోజు బెస్తపల్లె గ్రామంలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తమ పాఠశాలను శ్రమదానంతో స్వచ్ఛంగా మార్చారన్నారు. పాఠశ్శాలలో వంద మొక్కలు నాటి పచ్చదనం–పరిశుభ్రతకు నాంది పలికారని ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు. గ్రామ సర్పంచ్ లోకనాథరెడ్డి మొక్కలు నాటుతూ తమ గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సేవా ఫలాలు అందాయని ఎన్ఎస్ఎస్ వలంటీర్లను మెచ్చుకున్నారు. పచ్చదనంపైన ప్రతిజ్ఞపూని హరితాంధ్రప్రదేశ్ సాదనకై ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ఎన్ఎస్ఎస్ పీఓ నవీన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు సమృద్ధిగా ఉంటే మనం అభివృద్ధి చెందుతాం

**రాజుపాళెం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త.**



రాయలసీమలో సాగునీరు సమృద్ధిగా ఉంటే మనం అభివృద్ధి చెందటం జరుగుతుందని దీనికోసం మనందరం ఒకసారి ఆలోచించాలని రాయలసీయసాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరధరామిరెడ్డి అన్నారు.మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో బారతీయకిసాన్ సఘం అధ్యక్షులు సహదేవరెడ్డి అధ్యక్షతన రైతుసదస్సు నిర్వహించటం జరిగినది.ఈసమావేశంనకు ముఖ్యఅతిధిగా బొజ్జాదశరధరామిరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాయలసీమ ఎనుకబాటుకు కారణం వర్షాభావపరిస్థితులు కావని మనకుఉన్న నీటి వనరులను సక్రమంగా ఉపయోగించుకోకపోవటమే అని తెలుపుతూ కృష్ణా.తుంగభద్ర నీరును దిగువప్రాంతాలవారు వినియోగించుకొంటున్నారు మనం మాత్రం చూస్తూ ఉరుకున్నామని వరదలు సమయంలో వచ్చే నీరు రిజర్వాయర్‌లలో నిలువ చేసుకొని ప్రధాన కాలువలు,ఉపకాలువలు.పంటకాలువలు అన్ని ప్రాంతాలకు విస్తరింపచేసుకొని నీటి ఆధారిత పంటలను సాగుచేసుకొని మనం అభివృద్ధిచెందాలంటే రైతులు ఒక్కరే కాదు ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు.మనం మనప్రాంతం ఎందుకు వెనుకబాటుకు గురౌతున్నామో ప్రతిఒక్కరూ ఆలోచించాలని కోరారు.కేసికాలువ నీటివాటా స్వాతంత్రంరాక పూర్వమే జరిగిందని అది 39.9 టియంసిలని తుంగభద్ర డ్యాం,సుంకేసుల రిజర్వాయర్ ద్వారా రావాలని అది నేడు శ్రీశైలం డ్యాంకు చేరి అక్కడి నుండి వాటా పంచుతున్నారని,అవికూడా కుందూనది ద్వారా దిగువకు పోయి సోమశిల చేరుతున్నాయని కుందూ నదిపైన రాజోలిరిజర్వాయర్,గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాలు చేపట్టాలని వాటిలో నీరు నిల్వలను చేసుకొని కేసి కాలువ ఆయకట్టుకు నీరు సమృద్ధిగా అందించవచ్చని తెలిపారు.గండికోట,మైలవరం జలాశాల నీరు సక్రమంగా వినయోగించుకోవాలని తెలిపారు.మన ప్రాంతంలో 90లక్షల ఎకరాల భూమి ఉంటే 19లక్షల ఎకరాలకు సాగునీరు ఆయకట్టు ఉన్నదని దీంట్లో కేవటం 8లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతున్నదని తెలిపారు.మన పాలకులు ఒకరేమో పట్టిసీమ,పోలవరం తో నీరుఇస్తామంటారు,మరకరేమో ఎత్తిపోతలద్వారా నీరు అంటారు రాజోలిరిజర్వాయర్‌కు,ఉక్కుఫ్యాక్టరీకి రాళ్ళు పోటాపోటిగా వేశారు ఎందుకు మనందరిని మభ్యపెట్టటానికే అని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ బ్రిటిషువారి పాలన మాకొద్దని ఎందరో హహనీయులు పోరాటం చేశారని,జైళ్ళలో మగ్గినవారు కొందరు,ప్రాణాలర్పించినవారు ఎందరో అని వారు ఈస్వాతంత్రం ఫలితాలు పొందలేదని వారు మనకోసం ప్రాణాలుసైతం లెక్కచేయక స్వాతంత్రం తెచ్చారని వారిని పేరుపేరునా కొనియాడారు.రైతులు రైతుల సమస్యలకోసం పోరాటం వారి పిల్లల భవిష్యత్‌కోసం చేయక తప్పదని తెలిపారు.రాజకీయపార్టీలు,వర్గాలు,గ్రూపులు పక్కబెట్టి రైతులుగా ముందుకు రావాలని తెలిపారు.రైతులు వ్యవసాయం చేసి పంటలను పండిస్తేనే దేశంలోని ప్రజలందరికి తిండి,బట్ట,లతోపాటు వ్యాపారులకు ముడి సరుకులు లబిస్తాయని రైతులు కష్టాలు,నష్టాలు ఎదుర్కోని వ్యవసాయం మానుకుంటే వారి పిల్లలు చేయుటకు ఆసక్తి చూపక,పెద్దలు మాపిల్లలు అటెండరైనా పరవాలేదనుకుంటే వ్యవసాయం కుంటుబడితే మన భవిష్యత్ ఎమిటని ప్రశ్నించారు.మనకు కులం వద్దు,పార్టిలు వద్దు కేవలం రైతులుగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆర్‌టిపిపి ఏలక్ట్రికల్ కార్మికసంఘం నాయకులు సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులు వై.ఎన్.రెడ్డి,మాజీ ఎంపిపి రాఘవరెడ్డి,మాజీ జడ్‌పిటిసి సభ్యులు మహేశ్వరరెడ్డి, సహదేవరెడ్డిలు పలు అంశాలపైన రైతుల సమస్యలపైన చేపట్టవలసిన కార్యచరణపైన మాట్లాడారు.రైతులు రైతాంగసమస్యలను విరించారు.నీటిఅవగాహనే రాయలసీమకు రక్ష అనే పుస్తకంను అవిష్కరించారు.ఈకార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన ఆర్యవైశ్య ప్రముఖులు

**జిల్లా ఆర్యవైశ్య సంఘంలో బద్వేలుకు చెందిన 18 మందికి అవకాశం**



**బద్వేలు రూరల్ ,ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):**

కడపజిల్లా ఆర్యవైశ్య నూతన కమిటిలో బద్వేలు పట్టణానికి చెందిన 18 మంది ఆర్యవైశ్యులకు అవకాశం దక్కింది. ఆర్యవైశ్య మహాసభ లీగల్‌సెల్ అడ్వయిజర్ పీవీసెన్.ప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావులు పట్టణంలో ఆర్యవైశ్యులకు అందించిన సేవలకు గాను మున్సిపాలిటి 14 మందికి, మండలాల స్తాయిలో 4గురికి మొత్తం 18 మంది జిల్లా స్థాయిలో పదవులు దక్కడం అభినందనీయ పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఆదివారం పులివెందులలోని వాసవి ఫంక్షన్ హాలులో అతిరథ, మహారథుల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ కన్యకా పరమేశ్వరి కాంప్లెక్స్ వద్ద నుంచి 10 వాహనాలలో బద్వేలు నుంచి బయలు దేరి వెళ్లారు. ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా కడపజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్త రవికుమార్, ప్రధాన కార్యదర్శి మిట్టా వెంకట శ్రీహరి, కోశాధికారి కాంబోజి గంగాధర్‌లతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, సహాయ ప్రెసిడెంట్ కేవి.సుబ్బారావు, పబ్బుతి చంద్రశేఖర్, కొలిశెట్టి నాగరాజ, వైభవ్ ప్రసాద్, చాటకొండు సుబ్బారావు, అధనపు కార్యదర్శులుగా ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, చీదల వెంకటసుబ్బయ్య, వెంకట సతీష్, కార్యవర్గ సభ్యులు ఖాజీపేటకు చెందిన వెంకట క్రిష్ణమోహన్, ముచ్చర్ల సంజీవ్‌కుమార్, రెడ్డెయ్య, సుబ్రమణ్యం, గంగిశెట్టి, మండలాధ్యక్షులుగా జూటూరు నాగరాజ,నూకల రెడ్డెయ్య, చొప్పరపు పీరయ్య, కలసపాడు మలిపెద్దు నాగరాజ, ఓబుళశెట్టి సుబ్బరాయుడు, పొలిటికల్ కమిటి సభ్యులుగా రాచపూడి సాయిక్రిష్ణ, చెవుల వెంకటేశ్వర్లు, పబ్బుతి రాము, అంబటి సురేష్, గాదంశెట్టి లక్ష్మణరావు, విద్యాకమిటి సభ్యులుగా బుధవారం క్రిష్ణమూర్తి, మేడా సుబ్రమణ్యం, ఆరోగ్య కమిటి చైర్మన్‌గా కొండపల్లి చిన్న సుబ్బారావు, పబ్లిక్ కమిటి అండ్ మీడియా చైర్మన్‌గా వల్లంకొండు వెంకటరమణ, ట్రేడ్ అండ్ కమర్షియల్ చైర్మన్ కొండపల్లి సుభాష్‌తో పాటు పలువురు నూతన కమిటి సభ్యులు ఏపీ ఎన్విరాన్‌మెంటు కార్పోరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, నుడా చైర్మన్ బుక్కాల ద్వారకానాథ్, ఏపీ ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మహాసభ కోశాధికారి మిట్టా కరుణాకర్, కడపజిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు జగదీష్, దొంతు సుబ్రమణ్యం, టంగుటూరు ప్రసాద్‌లతో పాటు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎస్‌వి.సుబ్బారావు, మధు, పబ్బుతి సత్యనారాయణ, హజరత్, చక్రపాణి, సత్యనారాయణ, పత్తి రాజాగారి క్రిష్ణమూర్తి , సుధాకర్, ఆడిటర్ వెంకటేష్, లక్ష్మినారాయణ, వసంతలక్ష్మి, సుదీప్తి, యాదాళ్ల జయసింహరాజులతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటి సభ్యులను పలువురు శాలువా, పూలమాలలతో సత్కరించారు. జిల్లాలోని ప్రతి మండలంనుంచి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సభలో పండుగవాతావరణం కనిపించింది.

# జగనన్న లబ్ధిదారులతో కిక్కిరిసిపోయిన సబ్ రిజిస్టర్ కార్యాలయం



**రాయచోటి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :**

రాయచోటి పట్టణం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆదివారం జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన లబ్ధిదారులతో రిజిస్టర్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. వాలంటీర్ల తప్పిదం వల్ల లబ్ధిదారులందరూ రిజిస్టర్ కార్యాలయాన్ని చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయంలో కూడా రిజిస్ట్రేషన్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే వాలంటీర్లందరూ సబ్ రిజిస్టర్ కార్యాలయం వెళ్లాలని లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. దీంతో కార్యాలయం జనంతో నిండిపోయింది. రిజిస్టర్ కార్యాలయంలో సర్వర్ సక్రమంగా పనిచేయక రిజిస్ట్రేషన్లు కావడానికి జాప్యం జరుగుతూ వచ్చింది. దీంతో లబ్ధిదారులు ఇక్కట్లు గురైయ్యారు. ఒక సందర్భంలో సబ్ రిజిస్టర్ వారి పరిధిలోని సచివాలయంలో రిజిస్టర్ జరుగుతాయని లబ్ధిదారులకు సూచించినా వాలంటీర్ల రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లాలని చెప్పడంతో మేము వచ్చామని మాకు రిజిస్ట్రేషన్ చేయాలని లబ్ధిదారులు పట్టుబట్టారు. సర్వర్ పని చేయకపోవడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది తలలు పట్టుకున్నారు.

# దినేష్ ఆధ్వర్యంలో జనసేనలో భారీ చేరికలు



**రాజంపేట పిభ్రవరి 4 ప్రబాతవార్త:**

మండలంలోని కోనరాజుపల్లిలోజనసే న పార్టీ రాజంపేట సమన్వయకర్త ఆతికారి దినేష్ ఆధ్వర్యంలోజనసేన పార్టీ లో బారీగా చేరారు.కోనరాజుపల్లి కుచెందినసుమారు 75 కుటుంబాల వారు250మంది పార్టీలో చేరారు. ఈసందర్భంగా దినేష్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మొదటిగ్రామస్తులు ఆందరూ ఆతికారిదినేష్‌కి బ్యాండ్ మేళాలతో సాదర స్వాగతం పలికి శాలువా గజమాలతో సత్కరించారు.ఆనంతరం గ్రామ ప్రజలందరికి బోజనం సదుపాయం కల్పి ంచారుఈసందర్భంగా దినేష్ మాట్లాడుతూకోనరాజుపల్లి గ్రామస్తులుజనసేన పార్టీ సిద్దాంతాలు పవన్‌కల్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం చాలాసంతోషంగాఉందని ఇది వైకాపా పతనానికి నాంది ఆని బడుగు బలహీన వర్గాలకు వైకాపా చేసిందిఏమీ లేదని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిదులు దారి మళ్లించివారికి తీవ్ర ఆన్యాయం చేశారని తెలిపారు. చిన్న సుబ్బయ్య, కదిరమ్మ,నాగలక్ష్మి,సుప్రజ,వెంకటసుబ్బయ్య, సతీష్,గిరి, గంగాధర్ తోపాటు 250మంది పార్టీలో చేరారు.ఈ రోజు పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి జనసేన టిడిపి పార్టీ లను బలపరిచి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలనితెలిపారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు వరలక్ష్మి,కొట్టి శ్రీహరి,పోలిశెట్టి శ్రీనివాసులు,నాగార్జున, ఉపేం ద్రా, మస్తాన్‌రాయల్,నేతి వెంకటేష్,రత్నం,వెంకటేష్, సుబ్బయ్య,రమణ, సతీష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం అందించిన పుట్టా



**చాపాడు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**

ఆడుదాం ఆంధ్రాలో భాగంగా మండల పరిధిలోని అన్నవరం గ్రామానికి చెందిన బాలురు, బాలికల ఖో ఖో జట్లు నియోజికవర్గ స్థాయి పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకంగా ఆదివారం మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జీ పుట్టా సుధాకర్ యాదవ్ ఇరుజట్ల క్రీడాకారులకు ప్రోత్సహకంగా 50వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ భవిశ్యత్తులో మరిన్ని క్రీడాపోటీలలో పాల్గొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రోత్సాహక నిధిని గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు క్రీడాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారం రెండు సామాజిక వర్గాలకు పరిమితమేనా

**సమాజ్ వాది పార్టీ జాతీయ నాయకులు బుట్టా మధు**



**సిద్ధవటం,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**

మండలంలోని జాతీయ రహదారిలో ఉన్న కనుమలో పల్లి వద్ద ఆదివారం ఉమ్మడి కడప జిల్లా సామాజ్ వాది పార్టీ కార్యలయం ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంగా సమాజ్ వాది పార్టీ రాయలసీమ జిల్లా కోఆర్డినేటర్ పాండురంగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రెండు సామాజిక వర్గాల వారు మాత్రమే అధికారాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు పేద బలహీన వర్గాలకు చెందిన వారు ఎంతో ఇబ్బంది పడుతున్నారని దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయని అందుకు భిన్నంగా ప్రజలందరూ సమాజ్ వాది పార్టీ వైపు మొగ్గ చూపుతున్నారని ఆయన అన్నారు ఈ రోజు ఉన్న పార్టీలన్నీ కూడా అగ్ర నాయకుల చేతుల్లో ఉన్నాయని సమాజ్ వాది పార్టీ ఒక బీసీ నాయకుల ఎస్సీ ఎస్టీ పేద బలహీన వర్గాల పార్టీ అని రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి మండలం ప్రతి జిల్లా తిరిగి పార్టీ వైభవానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు తెలియజేశారు ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వైసిపి తెలుగుదేశం బిజెపి తీరని అన్యాయం చేస్తూ ఉందని రాష్ట్రంలో నియంత్రణ పాలన సాగుతుందని రాబోయే రోజుల్లో ఈ మూడు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు రాష్ట్రంలో 56 శాతం బీసిలు ఉన్నారని కానీ పదవులు మాత్రం బీసిలకు తగ్గడం లేదన్నారు జాతీయ నాయకులు బుట్టా మధు మాట్లాడుతూ బిజెపి అనగా బాబు జగన్ పవన్ కళ్యాణ్ అని వీళ్ళు ఏ మాత్రం ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలైనా ప్రత్యేక హోదా గాని ప్రత్యేక ప్యాకేజీ గాని పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి కృషి చేయలేదని ఇప్పటికైనా ప్రజలందరూ గుర్తుంచుకొని ఎన్నికల్లో 175 స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కార్యకర్తలు మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.